నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 22
జులై 2025

భూపాలపల్లి జిల్లా పాఠశాలల యాజమాన్యాల సంఘ ట్రస్మా అధ్యక్షుడిగా వీరమనేని సంపత్ రావు.



మల్హార్ జూలై 21 (నినాదం):
తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్రం తాడిచెర్ల గ్రామం నుండి నూతన అధ్యక్షుడిగా వీరమనేని సంపత్ రావు, ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు సోమవారం ట్రస్మా ప్రతినిధులు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపా ధ్యక్షులు బోడెటి మంజుల రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా జనగామ కార్తీక్ రావు, సహాయ కార్యదర్శి కుడుదుల రాజు, కోశాధికారిగా జాటోత్ నవీన్ కుమార్ ,ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడు వీరమనేని సంపత్ రావు, కృతజ్ఞతలు తెలియజేశారు.

దొడ్డ నారాయణరావు జీవితం ఎంతోమందికి ఆదర్శం
-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

కోదాడ/చిలుకూరు,జూలై 21(నినాదం):
సాయుధ పోరాట యోధులు సిపిఐ నేత దొడ్డ నారాయణ రావు మరణం, సమాజంలోని అనేక వర్గాలకు, పార్టీకి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు అన్నారు.సోమవారం మండల కేంద్రంలో సిపిఐ చిలుకూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డ నారాయణరావు సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో వామపక్ష పార్టీలన్నీ కలిసి పనిచేసినప్పుడే నారాయణ రావు లాంటి మహనీయుల ఆశయాలు నెరవేరుతాయి అని అన్నారు.స్వాతంత్ర పోరాటంలోనూ సాయుధ పోరాటంలోనూ చురుకైన పాత్ర పోషించిన గొప్ప నాయకుడు గుర్తు చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జనం బాధలు తెలిసిన నాయకుడని, వాటి పరిష్కారం కోసం ఎంతో కృషి చేశాడు అన్నారు. రాజకీయాల్లో మానవ విలువలు పెంచాలని కోరారు. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా రాజకీయాలు వ్యాపారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విలువలుదిగజారిపోతున్నాయని అన్నారు. ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ దొడ్డా నారాయణరావు ఆశయ సాధనకు కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తెలిపారు. నారాయణరావు సంతాప సభలో ఆమే మాట్లాడారు. దొడ్డా నారాయణరావు తనకు కుటుంబ సభ్యుడిగా ఉన్నారని అన్నారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసి వాటిని సాధించాడని తెలిపారు. అనంతనం దొడ్డా నారాయణరావు చిత్ర పటం వద్ద పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. నిబద్ధతకు నిలువెత్తు సాక్ష్యం దొడ్డ నారాయణరావు అని, నారాయణ రావు మరణం, సమాజంలోని అనేక వర్గాలకు, పార్టీకి తీరని లోటు అని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
సోమవారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డ నారాయణరావు సంతాప సభలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. జనం బాధలు తెలిసిన గొప్ప నాయకుడని కొనియాడారు. స్వాతంత్ర పోరాటంలోనూ సాయుధ పోరాటంలోనూ చురుకైన పాత్ర పోషించిన గొప్ప నాయకుడు అన్నారు.. జనం బాధలు తెలిసిన వాటి పరిష్కారం కోసం ఎంతో కృషి చేశాడు అన్నారు. . నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాడిన గొప్ప నాయకుడు నారాయణరావు అని అన్నారు.ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, బొల్లం మల్లయ్య యాదవ్, సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, ప ల్లా వెంకట్ రెడ్డి, చాడ వెంకటరెడ్డి సీపీఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, గన్నా చంద్రశేఖర్, సూర్యాపేట, ఖమ్మం సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శులు బెజవాడ వెంకటేశ్వర్లు, దండు సురేష్, రాష్ట్ర సాంస్కృతిక సలహా మండలి సభ్యులు పల్లె నరసింహ, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, తెలుగు ఆకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరి శంకర్, సీపీఐ, వివిధ పార్టీ నాయకులు, డ్వాక్రా ల సృజన, ముత్తవరపు పాండు రంగా రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,వంగవీటి రామారావు వక్కంతులు కోటేశ్వరరావు సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సిపిఐ చిలుకూరు గ్రామ కార్యదర్శులు షేక్ సాహెబ్ అలీ చిలువేరు ఆంజనేయులు, ఏ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మలగన్న అమ్మ మహంకాళి అమ్మ
-మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్

జవహర్ నగర్ జులై 21 (నినాదం):
అమ్మలగన్న అమ్మ మన మహంకాళి అమ్మ తల్లి అని ఆ మహంకాళి అమ్మ తల్లి దీవెనలు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహంకాళి అమ్మ దేవాలయానికి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని తెలంగాణ ప్రభుత్వం పండగలకు పెద్దపీట వేస్తుందని తెలంగాణలోని ప్రతి దేవాలయాలను ధూప దీప నైవేద్యాలతో భక్తితో కొలుచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు, జవహర్ నగర్ పెద్దలు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొని పోతరాజుల విన్యాసాలతో డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయినికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్

జమ్మికుంట, జూలై 21 (నినాదం):
వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే,హన్మకొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు.భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

భారీగా వర్ష సూచనలు.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మేడ్చల్ మల్కాజిగిరి,జులై21,(నినాదం):
వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉంటూ అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియోకాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం తక్కువనమోదైనా, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపడం జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు గ్రౌండ్ లో ఉంటూ, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయా లన్నారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు సమోదు చేయాలన్నారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందేనని,కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్మెంట్ ఉండాలి 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు. యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలని, స్టాక్ డిటైల్స్ ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమంగా క్రియేట్ చేస్తున్న వారి చర్యలు తీసుకోవాలన్నారు. కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని అన్నారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని, గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని, సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందని, రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్లురాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, సిపిఒ శేఖర్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షోభంలో పెట్టుబడిదారీ సమాజం
-పురోగమిస్తున్న ఎర్రజెండా సిద్ధాంతం
-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

వనపర్తి ప్రతినిధి, జులై 21 (నినాదం):
ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారీ సమాజం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నదని,ఎర్రజెండాసిద్ధాంతం పురోగమిస్తున్న దని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మూడవరోజు రాజకీయ శిక్షణ తరగతులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ చైనా, క్యూబా, వియత్నాం, ఉత్తరకొరియా, లావోస్ దేశాల్లో సోషలిజం స్థిరంగా అభివృద్ధి అవుతుందని, అమెరికా సామ్రాజ్యవాదం యుద్ధ ఉన్మాదిగా తయారైందని అన్నారు. యుద్ధ ఉన్మాదిగా ఉన్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని, సామ్రాజ్యవాదం కు వ్యతిరేకం గా ప్రజలంతా చైతన్యవంతులు కావాలని, భారత దేశ ప్రభు త్వం నరేంద్ర మోడీ అమెరికాకు జూనియర్ భాగస్వామిగా కావడానికి తయారయ్యారని, ఇది మన దేశ సార్వభౌ మాధికారానికి ముప్పు చేస్తుందని విమర్శించారు. లాటిన్ అమెరికా దేశాల్లో ఎర్రజెండా రెపరెపలాడుతుందని, అమెరికాలో సైతం యువత అయామ్ సోషలిస్టు అనే టీ షర్టులు వేసుకొని తిరుగుతున్నారని, భవిష్యత్తు సోషలిజం దేనని అన్నారు. ఇటీవల కాలంలో శ్రీలంకలో మూడు శాతం ఓట్లు మూడు సీట్లు ఉన్నా కమ్యూనిస్టులు 2024 నవంబర్లో 225 సీట్ల లో 159 ఎంపీ సీట్లు గెలుచుకొని దేశ అధ్యక్షున్ని, ప్రధానమంత్రి కమ్యూనిస్టులను ఎన్నుకున్న ప్రజలకు అభినందనలు అన్నారు. భారతదేశంలో మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ బిజెపి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందని, ఈ మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ముస్లిం మతోన్మాదమైన, హిందూ మతోన్మాదమైన ఒకటేనన్నారు. మత ఉన్మాద చర్యలకు వ్యతిరేకించాలని, మత సామరస్యాన్ని కాపా డాలని, లౌకిక రాజ్యాంగాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు జిల్లాలో వచ్చే మూడు సంవత్సరాల్లో జరగాల్సిన రాజకీయ కర్తవ్యాలను ప్రణాళికను పార్టీ ప్రజాసం ఘాల విస్తరణకు కావలసిన కర్తవ్యాలను వివరించారు. ఈ రాజకీయ తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. జబ్బార్, ఎం.రాజు, జిఎస్. గోపి, ఏ.లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, ఎస్.రాజు, ఆర్ ఎన్ రమేష్, బి.వెంకటేష్, వెంకట్ రాములు, బొల్లారం కృష్ణయ్య, మహబూబ్బాషా, గుంటి వెంకటయ్య, పరమేశ్వర చారి, సీనియర్ నాయకులు మహిమూద్, డి. కురుమయ్య, జి. మదన్, ఉమా నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు

క్రీడలతో శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం

వెల్గటూర్,జూలై21(నినాదం): క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతాయని ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నీలో వెల్గటూర్ జట్టు విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా విజేతగా నిలిచిన జట్టుకు ఎస్సై ఉమా సాగర్ ట్రోఫీ అందజేశారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ,భవిష్యత్ బంగారు బాటలు వేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో కోచ్ కాంపెల్లి సతీష్,సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు నక్క సురేష్,మూగల సంతోష్,రాజశేఖర్, మ్యకల వికాస్,ఆకుల సుమన్,పోలీసు సిబ్బంది నూనె కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రివర్గంలో
గిరిజనులకు స్థానం కల్పించాలి
ఈనెల 28న గాంధీభవన్ ముందు నిరసన
బంజారా గిరిజన విద్యార్థి సమాక్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్

వనపర్తి ప్రతినిధి, జులై 21 (నినాదం) :
రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడ సామాజిక వర్గానికి స్థానం కల్పించాలని బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు లంబాడ సామాజిక వర్గానికి మంత్రి పదవులు ఇచ్చారని చెప్పారు. మంత్రివర్గంలో లంబాడ సామాజిక వర్గానికి అవకాశం కల్పించకుండా ఇతర వర్గాలకు మాత్రమే ప్రాధాన్యత కల్పిస్తున్నారని చెప్పారు. లంబాడ సామాజిక వర్గానికి కీలక పదవులు, రాజకీయ అవకాశాలు కల్పించకుండా సీఎం రేవంత్ రెడ్డి అవమానిస్తూ చిన్నచూపు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజనులకు స్థానం కల్పించాలని కోరుతూ ఈనెల 28న చలో గాంధీభవన్ కార్యక్రమాన్ని నిర్వహించి బంజారా గిరిజన విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 45 లక్షల బంజారా సమాజం ఉందని, మూకుమ్మడిగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం పని చేసిందన్నారు. ఇందిరా గాంధీ, సోనియా గాంధీ హయాంలో బంజారా సమాజానికి మంత్రి పదవులు వచ్చాయని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక బంజారా సమాజాన్ని గుర్తించలేదని అన్నారు. బంజారా సమాజానికి మంత్రి పదవి ఇవ్వకుంటే తిరగబడేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మంత్రి పదవులు విషయంలో ఇటీవల రాహుల్ గాంధీని కలిసి చర్చించినట్లు చెప్పారు. కొన్ని రోజులు మంత్రివర్గ విస్తరణ చేయకుండా ఆపారని, కానీ రాహుల్ గాంధీకి తెలవకుండానే మంత్రివర్గ విస్తరణ చేపట్టారని అనుమానం కలుగుతుందన్నారు. బంజారా సమాజాన్ని గుర్తించి రిజర్వేషన్లు ఇచ్చారని, గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీకి గిరిజనులతో మంచి సంబంధాలు ఉన్నాయని, ఉమ్మడి పాలమూరు జిల్లాలో గిరిజనుల మద్దతుతోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే మంత్రి పదవులు గిరిజనులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు

కార్పొరేషన్ పరిధిలో బోనమెత్తిన బోనాల జాతర
-ప్రశాంతంగా పలారం బండ్లు ఊరేగింపు

జవహర్ నగర్ జులై 21 (నినాదం న్యూస్): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బోనాల జాతరకు భక్తులు పోటెత్తారు. రెండవ రోజు అమ్మవారి దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కార్పొరేషన్ పరిధిలోని పరిధిలోని పలు దేవాలయాల్లో పలహారం బండ్లు ఊరేగింపుతో భక్తుల డప్పు చప్పుల మధ్య జయ జయ ధ్వానాల మధ్య పోతరాజుల విన్యాసాలు అధ్యంతం ప్రజలను ఆకట్టుకున్నాయి. బాలాజీ నగర్ లోని మహంకాళి దేవాలయం వద్ద వందలాదిమంది భక్తులు క్యూ లైన్ లో నిలబడి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. మైకులహోరుతో ఉషారైన భక్తి పాటలతో జవహర్ నగర్ దద్దరిల్లింది. పలుచోట్ల అమ్మవారి దేవాలయాల వద్ద భక్తుల సందడితో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ దేదీప్యమానంగా వెలుగొందిందని భక్తులు గుర్తుచేసుకుంటున్నారు.

వర్షాలతో ప్రజలు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

వనపర్తి ప్రతినిధి, జులై 21 (నినాదం):
వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా వనపర్తి జిల్లాలో అన్ని ముం దస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం వర్షాకాలం నేపథ్యం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సహచర మంత్రులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేసి అప్రమత్తం చేశారు. సాగునీటి లభ్యత, వ్యవసాయం, రైతులకు కావా ల్సిన ఎరువులు, అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలు, రేషన్ కార్డుల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అన్ని విభాగాలు అప్ర మత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుం డా చూడాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా సహాయ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులకు ప్రబలే అవకాశాలు ఉన్న సందర్భంగా వైద్యశాఖ అధికారులను అప్రమత్తం చేయాల న్నారు. పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసు పత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా ప్రమాదాలు సంభవిస్తే వెంటనే బాధితులకు అండగా నిలవాల న్నారు. ముఖ్యంగా గిరిజన అటవీ ప్రాంతాల్లో ఉండే ప్రజలను అంటువ్యాధుల బారిన పడకుండా కాపాడాలన్నారు. ఇక వ్యవసాయానికి సంబంధించి జిల్లాల్లోని అన్ని ఎరువుల దుకాణా ల్లో యూరియా సహా కావలసిన ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల న్నారు. ఎరువులు లేవంటూ కృత్రిమంగా కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఎరు వుల దుకాణం ముందు ఎరువుల లభ్యతపై బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలన్నారు. ఈ విషయంలో ఏమైనా ఫిర్యాదులు ఉంటే రైతులు సంప్రదించేలా టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్లను బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేయాల న్నారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదన్నారు. ఎరువుల విషయంలో ఆందోళన అవసరం లేదని.. కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామని, ఇప్పుడు కూడా అదే స్థాయిలో రైతులు పంటలను ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో వారికి సాగునీరు సహా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చ ం ర్యలం తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారు లతో పాటు, నీటిపారుదల అధికారులు సమన్వ యం చేసుకుంటూ నీటిలభ్యతను చూసుకొని అవసరమైన చోట అందించే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం పేదలకు రేషన్ దుకాణాల ద్వారా ఇస్తుండడంతో రేషన్ కు డిమాండ్ పెరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇన్చార్జి మంత్రులు, స్థాని క ఎమ్మెల్యేల తో కలిసి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసేందుకు కార్యాచరణ రూపొందించి మండలాల వారీగా పంపిణీ చేయాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. ఈ అంశాలకు సంబంధించి కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.

-అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్
వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు మండలాల వారీగా రేషన్ కార్డులను పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని పౌరసర ఫరాల అధికారికి సూచించారు. అదేవిధంగా జిల్లాలో ఎన్ని ఎరువుల దుకాణాలు ఉన్నాయి, వా టిలో ఎరువుల లభ్యత గురించి బోర్డులు పెట్టేలా సంబంధిత దుకాణ యజమానులతో సమావేశం పెట్టి బోర్డులు ఏర్పాటు చేయించాలన్నారు. ఈ విషయంపై వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలని, బోర్డులు పెట్టని దుకాణదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇక వ్యవసాయం కోసం నీటి లభ్యత, అవసరానికి అనుగుణంగా రైతులకు నీటిని విడ